**DAY & DATE: SATURDAY, MAY 9th, 2026**

**Matter: QCFI Leader Summit**

**As appeared in the Newspapers:**

**ANDHRA JYOTHI**

ABN ఆంధ్రజ్యోతి

ON H

# ఉద్యోగం సాధించే చదువు అవసరం

● క్యూసీఎఫ్ఐ డైరెక్టర్ ఏఎల్ కిషన్




క్యూసీఎఫ్ఐ డైరెక్టర్ ఏఎల్ కిషన్‌కు సన్మానం

**బెంగళూరు, మే 9 (ఆంధ్రజ్యోతి):** కళాశాలలో ఉన్నత విద్య పూర్తి చేసేవారిలో కేవలం 20శాతం మాత్రమే ఉద్యోగులవుతున్నారని అందరికీ సాధ్యమయ్యేలాంటి నైపుణ్య విలువలతో కూడిన చదువు అవసరమని క్యూసీఎఫ్ఐ డైరెక్టర్ ఏఎల్ కిషన్ అభిప్రాయపడ్డారు. బీఎన్ఎంఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన లీడర్ సమ్మిట్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో కళాశాలలు ఉన్నాయని వందలాది కోర్సులు ఉన్నాయని, ఏటా లక్షలాదిమంది విద్యార్థులు నైపుణ్య కొరతతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారన్నారు. ఎటువంటి విద్యను కొనసాగిస్తున్నామనేది విద్యార్థులు గుర్తించాలన్నారు. కాలానికి అనుగుణంగా విద్యార్థులలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం కళాశాలలపై ఉందన్నారు. పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుని ప్రయోగాత్మక విద్య అందించాలన్నారు. బీఎన్ఎం గ్రూప్ సంస్థ అధ్యక్షులు నారాయణరావు మానె మాట్లాడుతూ విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికితీసేందుకు లీడర్ సమ్మిట్‌లాంటి కార్యక్రమాలు అవసరమన్నారు. ప్రతి అంశంలోనూ నాయకత్వ లక్షణాలను యువ విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌వై కులకర్ణి, డైరెక్టర్ టీజే రామమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, ట్రస్టీ ఈశ్వర్ మానెలు పాల్గొన్నారు.